ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.15.11.2024 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా పరీక్షలను ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు.
2. హైదరాబాద్ లో ఈ నెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ కార్యక్రమాన్ని అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
3. కేంద్ర మార్గదర్శకాల ప్రకారమే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.
4. సిక్కుల తొలి గురువు గురునానక్ జయంతిని, కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.

-------------------------------------

**ధర్మేంద్ర ప్రధాన్:**

దేశవ్యాప్తంగా ఎలాంటి పొరపాట్లు లేని విధంగా, పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఇందులో రాష్ట్రాల భాగస్వామ్యం

కూడా అవసరమని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఏర్పాటు చేసిన 2వ ఇన్ సైట్స్ ఫోరంను కేంద్ర మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. పరీక్షల్లోఅవకతవకల నివారణకు సంబంధించి ప్రొఫెసర్ రాధా కృష్ణన్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు పలు కోణాల్లో సంస్కరణలను ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. అంతకుముందు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అధ్యాపకులు, నిపుణులు, విద్యార్థులనుద్దేశించి, దేశ ప్రగతిలో పరిశోధన పాత్ర గురించి కేంద్ర మంత్రి ప్రసంగించారు. 2047 నాటికి అమృత కాలంలో దేశంలో జరిగే అభివృద్ధి ప్రపంచంలోనే గేమ్ చేంజర్ అవుతుందన్నారు. అమృత కాల లక్ష్యాలు చేరుకునేలా జాతీయ విద్యావిధానం సమగ్రంగా అమలు జరిగేలా చూడాలన్నారు. జాతీయ విద్యావిధానాన్ని సమగ్ర విజ్ఞాన ఖనిగా చూడాలన్న కేంద్ర మంత్రి, పరిశోధనలపై దృష్టిపెట్టటం ద్వారానే సరికొత్త ఆలోచనాత్మక సమాజ సృష్టి సాధ్యం అన్నారు.

**(Soundbyte- Education Minister)**

ప్రపంచానికి రానున్న రోజుల్లో భారత్ ను నైపుణ్య కేంద్రంగా మార్చాలనీ అభిప్రాయపడ్డారు.

**MSL**

---------------------------------

**కిషన్ రెడ్డి**

అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్ మంథన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శిల్ప కళా వేదికలో ఈ నెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ జరుగుతుందని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో చెప్పారు. హైదరాబాద్ లో ఈ ఏడాది లోక్ మంథన్ జరగడం సంతోషంగా ఉందని అన్నారు. కవులు, కళాకారులు, విదేశీ అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 21న స్టాల్స్ ను సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్ మంథన్ ను ప్రారంభిస్తారని కిషన్ రెడ్డి చెప్పారు.

**పీటీసీ/హైదరాబాద్**

---------------------------------

**తుమ్మల నాగేశ్వరరావు**

పేదలకు సన్న బియ్యం ఇచ్చే ఉద్దేశంతో సాగును పెంచామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారమే రాష్ట్రంలో ధాన్యం కొనుగోల్లు జరుగుతున్నాయని, విపక్షాలు ధాన్యం కొనుగోలు పై విమర్శలు మాని కేంద్ర నిబంధనలు మార్చేలా ఒత్తిడి తేవాలని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 7 వేల 400 కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని, ఇంతవరకు రైతులకు 2 300 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని మంత్రి చెప్పారు. సబ్ కమిటీ నివేదిక అనంతరం రైతు భరోసా ఇస్తామని, పంట బీమాను పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు కూడ సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సన్న వడ్లు కొన్న ఐదారు రోజుల్లోనే బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు.

**డెస్క్**

-------------------------------

**సర్వే**

రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి కుటుంబ సర్వే సాఫీగా సాగుతోందని ప్రభుత్వం తెలిపింది. సర్వేలో సేకరించిన సమాచారం గోప్యంగా ఉంటుందని ఇదువల్ల ఎవరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిలిచపోవని మంత్రి పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. ప్రజలకు ఇంకా అదనపు పథకాలు అందించడానికి సర్వే సమాచారాన్ని ఉపయోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి వర్గం తీర్మాన తర్వాత శాసన సభలో ఆమోదించిన అనంతరం సర్వే ప్రారంభించామని, ఎన్యూమరేటర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి వరకు 30 శాతం సర్వే పూర్తి కాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాలుగున్నర లక్షల ఇళ్లకు సర్వే పూర్తయిందని ఆయన తెలిపారు.

**డెస్క్**

**---------------------------------**

**ప్రజా దినోత్సవం**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న సమీక్ష జరిపారు. డిసెంబర్ 9వ తేదీ వరకు విజయోత్సవాలు నిర్వహిస్తారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న 22 జిల్లాల్లో ఇంధిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి వరంగల్ నుంచి శంకుస్థాపన చేస్తారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్, సెక్రటేరి , నెక్లెస్ రోడ్ పరిసరాల్లో సంబరాలు నిర్వహిస్తారు. 9వ తేదీన సచావాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. నియోజకవర్గాల వారీగా కూడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**PN**

---------------------------

**గురునానక్**

సిక్కు మత గురువు గురునానక్ 555వ జయంతిని ఈ రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా గురు ద్వారాలలో ప్రత్యేక ప్రార్థనలు ఇతర కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్ లోని అమీర్ పేట గురుద్వారాలో ఈ ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సిక్కువాడ గురు గోవింద సాహేబ్ గురుద్వారాలో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. గురునానక్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు

శుభాకాంక్షలు తెలిపారు. మానవాళికి సత్యం, అహింసలతో కూడిన ప్రేమ మార్గాన్ని చూపిన గురునానక్ బాటలో నడవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**డెస్క్**

--------------------------------

**కార్తీక పౌర్ణమి**

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్బంగా ఈ  రోజు  శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ శివ, విష్ణు ఆలయాల్లో  ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.  కృష్ణ, గోదావరి నదుల్లో ఉదయం పెద్ద సంఖ్యలో పౌర్ణమి స్నానాలు చేశారు. హన్మకొండలో ని వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరస్వామికి పెద్ద ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వరంగల్ లోని భద్రకాళి దేవాలయానికి కూడ భక్తుల తాకిడి పెరిగింది. ఖిల్లా వరంగల్ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయం కూడ భక్తులతో రద్దీగా ఉంది. భద్రాచలంలో అధిక సంఖ్యలో భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నల్గొండ జిల్లాలో వాడపల్లి వద్ద ఉన్న కృష్ణా-మూసీ సంగమానికి తెలుగు రాష్ట్రాల భక్తులు భారీగా తరలివచ్చి పుణ్య స్నానాలు చేశారు. అక్కడి మీనాక్షి, అగస్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నల్గొండ సమీపంలోని పానగల్లు ఛాయ, పచ్చల సోమేశ్వరాలయాలకు కూడ భక్తులు భారీగా తరలివచ్చారు. వేములవాడ  రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చారు. రద్దీ

కారణంగా ఈ రోజు అభిషేకాలు రద్ద చేశారు. జిల్లాలోని రుద్రంగి లక్ష్మి నరసింహస్వామి, రామన్నపేట వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివార్ల కళ్యాణోత్సవాలు నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేసి ఉసిరికాయలపై కార్తీక దీపాలు వెలిగించారు. శివునికి అభిషేకాలు చేశారు. జంట నగరాల్లో కూడ వివిధ ఆలయాల్లో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**డెస్క్/పీటీసీస్**

---------------------------

**జనగామ**

చేప పిల్లల పంపిణీలో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆరో స్థానంలో నిలిచిందని జిల్లా మత్స్య శాఖ అధికారి రాణాప్రతాప్ తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది కోటి 36 లక్షల చేప పిల్లల పంపిణీ లక్ష్యానికి గాను, 83.50 శాతం పూర్తయినట్లు ఆయన చెప్పారు. ఈసారి చెరువుల్లో, రిజర్వాయర్లలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో చేప పిల్లల లక్ష్యాన్ని కూడ సగానికి తగ్గించినట్లు ఆన చెప్పారు.

**పీటీసీ**

---------------------

**నల్గొండ**

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ప్రచురించిన నల్గొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధాన్ని రేపు నల్గొండలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో ఆవిష్కరిస్తారు.

ఇంతవరకు 19 జిల్లాల సమగ్ర స్వరూప గ్రంధాలను అందుబాటులోకి తెచ్చామని రేపు 20వ జిల్లాగా నల్గొండ జిల్లా గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్నామని సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య తెలిపారు.

**పీటీసీ**

-------------------------

**జ్యోతిబా పూలే**

ఆసిఫాబాద్ జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాయాల్లో ఖాళీగా ఉన్న ఉపాద్యాయ పోస్టులకు గెస్ట్ ఉపాధ్యా ఎంపిక రేపు నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ కర్త బి. శ్వేత తెలిపారు. ఎమ్మెస్సీ బీఈడీ, ఎంఏ బీఈడీ, టెట్ పూర్తియన వారు ఈ పోస్టులకు అర్హులని, ఆసక్తి ఉన్నవారు రేపు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని ఎంజేపీ జూనియర్ కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని శ్వేత సూచించారు.

**పీటీసీ**

---------------------------

**ఓటరు చైతన్యం**

అర్హత కలిగిన వారు ఓటర్లుగా నమోదయ్యేలా చైతన్యవంతులను చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఓటర్లను చైతన్యపరిచేందుకు హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

**పీటీసీ**

--------------------------------

**ధాన్యం కొనుగోలు**

ఆసిఫాబాద్ జిల్లాలోని అప్పపెల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సందర్శించారు. జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వాటిలో రైతులు పంటను విక్రయించి మద్దతు ధఱ పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలకు రావడానికి రైతులకు తేదీవ వారీగా టోకెన్ జారీ చేయాలని సూచించారు. 17 శాతం తేమ నిబంధన గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

**పీటీసీ**

---------------------------------------